


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




సోమవారం 01-12-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :181 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది: మోదీ

- పరిశోధన రంగంలో భారత్ వేగంగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
- యువత తమ శక్తి, సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.
- మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని ప్రశంసించారు.
- గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సేవా రంగాల్లో యువత అద్భుత ప్రతిభ కనబరిచారు.
- స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటివి 'వికసిత్ భారత్' కలను సాకారం చేస్తాయని తెలిపారు.



దిల్లీ: పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందన్నారు. మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు.

పేజి 2లో

## ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకొన్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ

- భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు వినియోగిస్తున్న ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ప్రకటించింది.
- దేశంలో ఉన్న మొత్తం 338 ఏ320 విమానాల్లో.. ప్రస్తుతం విధుల్లో ఉన్న 323 విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పూర్తయ్యింది.



2లో

## నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియాపై కొత్త ఎఫ్ఐఆర్



దిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసు లో దిల్లీ ఈవోడబ్ల్యూ కాంగ్రెస్ అగ్రనేతలపై సహా మరికొందరిపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారంతో ఎఫ్ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పేజి 2లో

## 'సర్' గడువు ఏడు రోజులు పొడిగించిన ఈసీ




ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) గడువును 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మరో ఏడు రోజులు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకొంది. ఓటర్లు తమ పేర్లను ఎలక్టోరల్ రోల్స్‌లో తనిఖీ చేసుకొనేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకొంది. పేజి 2లో

## మూడు జిల్లాలకు రెడ్ ఎలర్ట్



2లో

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న దిత్వా తుపాను
- పలు జిల్లాలకు భారీ నుంచి అత్యంత భారీ వర్ష సూచన

## గత అనుభవాల పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో సీఎం, మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నట్టు చెప్పారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ తయారు చేసినట్టు పేర్కొన్నారు.

2 లో

## తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



వివరాలు 2 లో..

## హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం



- ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేయనున్నారు.
- విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తారు.
- హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తారు.

హుస్నాబాద్: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా, ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిసెంబర్ 3న హుస్నాబాద్‌లో జరిగే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం..

పేజి 2లో

## దిత్వా తుపాను.. సాయం కోసం చేసే కాల్స్‌కు వెంటనే స్పందించాలి: హోంమంత్రి అనిత

అమరావతి: దిత్వా తుపానుపై సచివాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అధికారులు మరింత అలర్ట్‌గా ఉండాలని హోం మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.సహాయం కోసం కంట్రోల్ రూమ్‌కు వచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను నియమించాలని దిశానిర్దేశం చేశారు. ఈదురు గాలుల ధాటికి విరిగిన కొమ్మలు, హోర్డింగ్స్ వంటివి వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేయాలని తెలిపారు. అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించడానికి కూడా ఏర్పాట్లు చేశామన్నారు.



- తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
- ప్రాణనష్టం జరగకుండా చూడడమే ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.
- కంట్రోల్ రూమ్‌కు వచ్చే సహాయక కాల్స్‌పై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.
- ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, విరిగిన చెట్లు, హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని తెలిపారు.

## నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్




2లో

## 'మా ఓటు అమ్మబడదు'.. సిద్దిపేట జిల్లాలో యువకుల వినూత్న ప్రచారం



2లో

# పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గౌండ్ల వెంకట్ నామినేషన్

**- పర్వతాపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం: గౌండ్ల వెంకట్, హైకోర్టు న్యాయవాది**

**ఇది కద నిజం, పర్వతాపూర్, కొందుర్గ్ మండల్ :**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పర్వతాపూర్ గ్రామంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ పదవికి హైకోర్టు అడ్వొకేట్ గౌండ్ల వెంకట్ నామినేషన్ దాఖలు చేశారు. 2019 ఎన్నికల్లో స్వల్ప తేడాతో పరాజయం పొందిన వెంకట్, ఈసారి మరింత స్పష్టమైన అభివృద్ధి దృక్పథంతో ప్రజల్లోకి రావడం గ్రామవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.
నామినేషన్ అనంతరం గౌండ్ల వెంకట్ మాట్లాడుతూ పర్వతాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన సంకల్పమని తెలిపారు. తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, సమగ్ర డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, విద్యార్థులకు నూతన పాఠశాల భవన నిర్మాణం, నాణ్యమైన విద్య అందించడం, రైతులకు వ్యవసాయ సహాయాలు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలను ముఖ్య ప్రాధాన్యతలుగా పేర్కొన్నారు. అలాగే స్త్రీల భద్రత, వృద్ధుల ఆరోగ్యం ఆర్థిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.గత ఎన్నికల్లో వృత్తి రీత్యా హైదరాబాదులో ఉండాల్సి రావడం వల్ల ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయడానికి తగిన సమయం కేటాయించలేకపోయానని వెంకట్ గుర్తుచేశారు. ఈసారి గ్రామానికి పూర్తిస్థాయి సమయం కేటాయిస్తూ, పర్వతాపూర్‌లోనే స్థిరంగా ఉండి 24 గంటలు, 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. 2019 ఎన్నికల్లో 350 ఓట్లు సాధించి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా నిలిచిన విషయం కూడా గ్రామ ప్రజల్లో తనపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తోందని అన్నారు.



ప్రభుత్వ నిధులతోపాటు ప్రైవేట్ సంస్థల సహకారాన్ని సమన్వయం చేస్తూ అభివృద్ధి తీసుకురావడంలో తనకు మంచి అవగాహన ఉందని పేర్కొన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్, మంచినీటి సమస్యలు లేకుండా, సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అవసరమైతే సొంత ఖర్చుతోనైనా పనులు చేయడానికి వెనుకాడనని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం, మద్దతు కోరుతు "పర్వతాపూర్ అభివృద్ధి కోసం మీరు ఇచ్చే ప్రతి ఓటు నాకు ఎంతో విలువైనదన్నారు. మీ అమూల్యమైన ఓటుతో నన్ను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టడానికి పూర్తి సమర్పణతో పనిచేస్తాను" అంటూ విజ్ఞప్తి చేశారు. హైకోర్టు అడ్వొకేట్‌గా దశాబ్దాల అనుభవం కలిగిన గౌండ్ల వెంకట్, గ్రామ సమస్యలను చట్టపరంగా మరియు పరిపాలనా దృక్పథంలో పరిష్కరించగల నైపుణ్యం కలిగిన నాయకుడిగా గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# క్రిస్మస్ సీజన్‌కు స్వాగతం చెప్పేందుకు... భాగ్యనగరం సిద్ధమైంది..





**ఇది కద నిజం,హైదరాబాద్:**
ప్రముఖ కోరల్ బృందం ద ఫెస్టివల్ కొయర్‌స్టర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో గ్రాండ్ కాన్సర్ట్‌ను నిర్వహించింది. "వాట్ ఎ డే ఆఫ్ జాయ్" పేరుతో జరిగిన ఈ ప్రదర్శనను సంగీతాభిమానులు ఆసక్తి తిలకించారు. హృదయాన్ని హత్తుకునే హార్మోనీస్, భావోద్వేగాలను రేకెత్తించే... స్వరాల విన్యాసం కొయర్‌స్టర్స్‌కి ప్రత్యేకతగా నిలిచింది. ఈ కాన్సర్ట్ క్లాసికల్, సెమీ క్లాసికల్, ఆధునిక క్రిస్మస్ సంగీతం, సంప్రదాయ కీర్తనలతో కొత్త సంగీత అలంకరణల సంతరించుకున్నాయి. కోరల్ హార్మోనీస్, సోలో పార్ట్స్, ఎన్సెంబుల్ పీస్‌లు తదితర ప్రత్యేకతలతో ప్రేక్షకులను అలరించాయి. క్రిస్మస్‌లోని ఆనందం, శాంతి వీటిని సంగీతం ద్వారా అందరికీ పంచడమే మా లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌లో క్రిస్మస్ సీజన్ వేడుకలకు ఈ కాన్సర్ట్ శుభారంభంగా నిలుస్తుందని సంగీత ప్రియులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరమూ వీరి ప్రదర్శనలకు మంచి ఆదరణ లభిస్తోందని ఈసారి కూడా క్రిస్మస్ వేడుకల ఉత్సాహాన్ని మరింత పెంచేలా కార్యక్రమాన్ని సిద్ధం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అరుణ బహుగుణ, తెలంగాణ ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, ఐ ఎఫ్ ఎస్ అధికారిని సోని బాలాదేవి, దీప్తి మోసెస్, మాజీ ఐఏఎస్ అధికారిని రేచల్ చటర్జీ రత్నప్రభ , డాఫ్ని రెబెల్లో ప్రిన్సిపల్ సెక్రెటరీ జ్యోతి బుద్ధా ప్రకాష్, ఐపీఎస్ అధికారి జోయం డేవిస్ మరియు పలువురు ఇతర అధికారులు సంగీత ప్రియా అభిమానులు పాల్గొన్నారు

# రవీంద్రభారతిలో నాట్య మయూర అకాడమీ 8వ వార్షికోత్సవం





**ఇది కద నిజం:**
నాట్య మయూర కూచిపూడి డాన్స్ అకాడమీ, హైదరాబాద్ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నాట్య మయూర అకాడమీ 8వ వార్షికోత్స వం "నాట్య పరంపర 2025" ఘనంగా నిర్వహించబడింది. కళాభిమానులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ సంవత్సరం కార్యక్రమం "గురు-శిష్య పరంపర" అనే అంశంతో కొనసాగింది. భారతీయ శాస్త్రీయ కళలలో కీలకమైన గురు సంప్రదాయాన్ని, తరతరాలకు చేరే జ్ఞాన సరస్వ తిని ఈ కార్య క్రమం ప్రతిబింబించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామచందర్ రావు - రాష్ట్ర అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ, డా. మంజుల అనాంగాని పద్మశ్రీ పురస్కార గ్రహీత, డా. వేదాంతం రామలింగ శాస్త్రి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, డా. మద్దాలి ఉషా గాయత్రి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, డా. అనుగూల నరసింహారావు డైరెక్టర్ సంస్కృతి శాఖ పాల్గొన్నారు కె. ప్రవర్ధ, కె. శుభగి, ఎల్. రిత్విక, ఎస్. సహాన, బి. ధృతి రెడ్డి, ఆర్. నిత్యాక్షర, కె. ఆరుషి, వి. సిరి ప్రియ, వి. శ్రేష్ఠ, ఎ. అన్వి, వై. సుమన, జి. శ్రద్ధ, వి. సహస్ర, వి. వెన్నెల, సగర రెడ్డి, డి. వెన్నెల, జి. శాన్వి రెడ్డి, బి. ఈశ్వర్య, పి. సహస్ర, పి. యుక్త రెడ్డి, టి. లాస్య, ఎం. తన్మయి, కె.ఎన్.వి. శ్రీయ, పి. అవ్విగ్న రిధి రెడ్డి, వి. విజయ శ్రీ, జె. సంపద, ఆర్ణవి సి., జి. బవ్యశ్రీ, పి. అనీషా, ఎం. హరిణి, బి. లక్ష్మి, బి. లక్ష్మి, జి. యుక్త, ఎ. లయ, సి. శృతి, బి. సోనికా నాయుడు. తదితర కళాకారులు పాల్గొన్నారు.

# మొగిలిగుండ్ల గ్రామంలో సర్పంచ్,ఉప్ప సర్పంచ్ ఏకగ్రీవం

**ఇది కద నిజం,మొగిలిగుండ్ల:**
మర్పల్లి మండలంలోని మొగిలిగుండ్ల గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. గ్రామ ప్రజల సంపూర్ణ సమైక్యతతో మాలిపటెల్ రాచన్నను సర్పంచ్‌గా, వై. నర్సింలును ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. అభ్యర్థుల ఏకగ్రీవ ఎంపికతో గ్రామం మొత్తం ఆనందోత్సాహాల మధ్య ఎన్నికల ప్రక్రియ ముగిసింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాలిపటెల్ రాచన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమకు ముఖ్య లక్ష్యం అని తెలిపారు. శుద్ధి నీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, వెలిగింపునకు వీధిదీపాల ఏర్పాటు, మౌలిక వసతుల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి పంచాయితీ సభ్యులతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఉప సర్పంచ్ వై. నర్సింలు మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకానికి తగిన విధంగా సేవలు అందిస్తామని తెలిపారు. యువత అభివృద్ధి, శానిటేషన్ మెరుగుదల, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఏకగ్రీవ ఎన్నికలతో గ్రామాభివృద్ధి దిశగా మరింత వేగం సిద్ధమవుతుందనే ఆశాభావం గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతోంది.




# వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసివేయడం సరికాదు

**- భగవంతునికి భక్తున్ని దూరం చేయడం ఎందుకు**
**- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**ఇది కథ నిజం న్యూస్**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా ఆలయాన్ని మూసివేయడం సరికాదని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల నెపంతో ఈ పవిత్రమైన కార్తీక మాసంలో ఆలయాన్ని బంద్ చేయడం అన్నది భగవంతునికి భక్తున్ని దూరం చేయడమేనని తెలిపారు. భక్తుల విశ్వాసాలను దెబ్బతినే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు



# సమాజ సేవకు సిద్ధం - శ్రీరామ ఫౌండేషన్

**ఇది కథ నిజం న్యూస్**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన కొంత మంది శ్రీరామ ఫౌండేషన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీరామ ఫౌండేషన్ చైర్మన్. బోయిని రామచంద్రం మాట్లాడుతూ సమాజానికి మా వంతు సేవ చేయాలని లక్ష్యంతో మిత్రులం కలిసి శ్రీరామ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరుపేదలకు విద్యార్థులకు యువతకు మా వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని రాబోయే కాలంలో సమాజానికి మా వంతు వివిధ రకాల సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరామ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చాడ రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు శనిగారి రాజ్ కుమార్, శిగుళ్ళ మల్లేశం, కోశాధికారి నరేష్ ముఖ్య సలహాదారులు మల్లికార్జున్,ఆంజనేయులు, డాక్టర్ కనకరాజు,సబ్యులు ఆకుల ప్రభాకర్,రవీందర్ రెడ్డి,ప్రభు,బాలరాజు గౌడ్,రాజు,ఎల్లం,సాయి,విష్ణు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి పట్టుబడిన : ఆరుగురు పేకాట రాయుళ్లు

**ఇది కథ నిజం న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పాపిడిగూడెం గ్రామ శివారులోని పామాయిల్ తోటలో పేకాట స్థావరంపై ఎస్సై యయాతి రాజు సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని స్టేషన్ కు తరలించారు. వారి నుంచి రూ. 36580/- నగదు, మూడు బైకులు, ఆరు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నిసార్లు హెచ్చరించినా వీరు మారడం లేదని ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్సై యయాతి రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న 340 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు..



**ఇది కథ నిజం న్యూస్**
సంగారెడ్డి జిల్లా పాషా మైలారం నుండి మహారాష్ట్ర నాందేడ్ కు 340 క్వింటాళ్ల ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలించే క్రమంలో టాస్ఫోర్స్ అధికారులైన డీఎస్పీ రమేశ్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నరసింహులు, అజయ్, సాయి కుమార్ లు నమ్మదగిన సమాచారం మేరకు వాహనాన్ని వెంటాడి తూప్రాన్ లోని బైపాస్ లో పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. పట్టుకున్న వాహనాన్ని తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంచారు. అనంతరం తూప్రాన్ లోని పౌర సరఫరాల గోదాములలో వీటిని భద్రం చేయడం జరిగిందని రాష్ట్ర సివిల్ సప్లై డి.ఎస్.పి. రమేష్ రెడ్డి అన్నారు. డ్రైవర్, క్లీనర్ అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామన్నారు. ఇందులో సివిల్ సప్లై జిల్లా ఇన్స్పెక్టర్లు నరసింహులు, ఇన్స్పెక్టర్ అజయ్, సాయి కుమారులు ఉన్నారు.

## త్రిష, నయన్ ఇక్కడ ఫైట్ షురూ..?




కోలీవుడ్ స్టార్ హీరోయిన్స్ త్రిష, నయనతార ఇద్దరు కూడా అక్కడ ఇప్పటికీ మంచి ఫాం కొనసాగిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ హీరోయిన్స్ త్రిష, నయనతార ఇద్దరు కూడా అక్కడ ఇప్పటికీ మంచి ఫాం కొనసాగిస్తున్నారు. నయనతార అయితే లేడీ సూపర్ స్టార్ గా అదరగొట్టేస్తుంది. ఐతే మధ్యలో త్రిష కూడా నయన్ కి పోటీగా వస్తుంది. ఈమధ్య త్రిష తమిళ్ లో వరుస స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తుంది. త్రిష, నయనతార కోలీవుడ్ ఫైట్ కొనసాగుతుంది. ఐతే ఈ ఫైట్ కేవలం తమిళ్ లో మాత్రమే కాదు తెలుగు సినిమాలకు వచ్చింది. విశ్వంభర సినిమాలో త్రిష.. మెగా 156 సినిమాగా వస్తున్న విశ్వంభర సినిమాలో చిరంజీవికి జతగా నటిస్తుంది త్రిష. దాదాపు 13, 14 ఏళ్ల తర్వాత త్రిష తెలుగు సినిమా చేస్తుంది. విశ్వంభర ఆమెకు తెలుగులో మళ్లీ ఫాం కొనసాగించేలా చేస్తుందని నమ్ముతుంది. ఐతే త్రిష వచ్చిందో లేదో మెగా 157 సినిమాకు నయనతార మళ్లీ టాలీవుడ్ రీ ఎంట్రీ ఇస్తుంది. అంతకుముందు తమిళ్ తో పాటు తెలుగులో కూడా వరుస సినిమాలు చేసిన నయనతార ఎందుకో అమ్మడు సడెన్ గా తెలుగు సినిమాలు ఆపేసింది. తే ఇప్పుడు మళ్లీ మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబో సినిమాలో ఆమె నటిస్తుంది. మెగా 157 సినిమాగా వస్తున్న ఈ మూవీ 2026 సంక్రాంతికి వస్తుంది. ఐతే చిరంజీవి వరుస రెండు సినిమాల్లో త్రిష, నయనతార నటిస్తున్నారు. ఈ సినిమాలు వాళ్లిద్దరికి మళ్లీ తెలుగులో ఫాం లోకి తీసుకు వచ్చేలా ఉన్నాయి. ఐతే సినిమాల పరంగా తమిళ్ లో త్రిష, నయనతార పోటీ పడుతున్నారు. ఇద్దరు కూడా ఒక సినిమాకు ఆమె మరో సినిమాకు ఈమె అనేలా పరిస్థితి ఉంది. తమిళ్ లో కాదు తెలుగులో ఇద్దరు మధ్య పోటీ.. త్రిష, నయనతార మధ్య ఈ ఫైట్ ఇంట్రెస్టింగ్ గా మారింది. తమిళ్ లో కాదు తెలుగులో ఇద్దరు మధ్య జరుగుతున్న ఈ పోటీ ఆసక్తికరంగా మారింది. ప్రత్యేకంగా ప్లాన్ చేయకపోయిన సరే త్రిష, నయనతార ఇద్దరు కూడా సడేన్ గా తెలుగు సినిమాలు టార్గెట్ చేసుకున్నారు. తెలుగులో హీరోయిన్స్ కు మంచి డిమాండ్ ఉంటుంది. తప్పకుండా మళ్లీ త్రిష, నయనతార తిరిగి ఫాంలోకి వస్తే మాత్రం వరుస సినిమాల్లో నటించే ఛాన్స్ ఉంటుంది. త్రిష ఐతే ఇప్పటికీ గ్లామరస్ గా అదరగొట్టేస్తుంది. ఆమెతో లవ్ స్టోరీ తీసినా తీయొచ్చు అనేలా ఉంది. నయనతార ఇంకా తన పవర్ ఫుల్ సినిమాలతో అదరగొట్టాలని చూస్తుంది. ఈ ఇద్దరు మళ్లీ తెలుగు సినిమాల్లో నటించడంతో వాళ్ల తెలుగు ఫ్యాన్స్ కి సూపర్ హ్యాపీ అనిపిస్తుంది.

### ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న

## పాయల్..నడుము వయ్యారాలతో!



సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది.ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది.ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారుతున్నాయి.పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది.అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది.ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.



## ఘాటీ ప్రపంచంలో 'దస్సోర దస్సోర' లిరిక్స్




ఘాటీల జీవితంలో ఎదురయ్యే కష్టాలు, వాస్తవాన్ని హైలెట్ చేశాయి. రాక్ స్టైల్ మ్యూజిక్‌తో పాటను బలంగా నిలిపారు. టాలీవుడ్ క్వీన్ అనుష్క శెట్టిని బిగ్ స్క్రీన్ పై చూసి చాలా కాలమైంది. ఇక మరోసారి తన ప్రత్యేకమైన స్క్రిప్ట్ సెలెక్షన్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఘాటీ అనే యాక్షన్ డ్రామాలో ఆమె కీలక పాత్రలో నటిస్తోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రానికి క్రిష్ జగర్లమూడి దర్శకత్వం వహిస్తుండగా, యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి భారీ బడ్జెట్ పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్, ఫస్ట్ సాంగ్ సూపర్ రెస్పాన్స్ పొందాయి. సినిమా మీద అంచనాలు ఒక్కసారిగా పెంచేశాయి. తాజాగా దస్సోర దస్సోర అనే పవర్ ప్యాక్డ్ రాక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ తో సినిమా చుట్టూ హైప్ మరింత పెరిగింది. ఈ పాటను సంగీత దర్శకుడు సాగర్ నాగవల్లి కంపోజ్ చేయగా, లిరిక్స్ ను ఈఎస్ మూర్తి రాశారు. లిరిక్స్ ఘాటీల జీవితంలో ఎదురయ్యే కష్టాలు, వాస్తవాన్ని హైలెట్ చేశాయి. రాక్ స్టైల్ మ్యూజిక్‌తో పాటను బలంగా నిలిపారు. గీతా మాధురి, సాకేత్ కోమందూరి, శ్రుతి రంజని తమ ఎనర్జిటిక్ వాయిస్ తో ఈ సాంగ్ ను మరింత పవర్‌ఫుల్ చేశారు. అదే సమయంలో పాటలో చూపించిన యాక్షన్ సీన్స్, బీటీఎస్ క్లిప్స్ సినిమాకు ఉన్న ఇంటెన్సిటీని స్పష్టంగా చూపించాయి. క్రిష్ జగర్లమూడి తన విజన్ తో, ప్యాషన్ తో తెరకెక్కిస్తున్న ఈ మూవీ, టెక్నికల్ విలువల పరంగా కూడా వేరే లెవెల్ లో కనిపిస్తోంది. ప్రతి ఫ్రేమ్ లో డీటైలింగ్ అద్భుతంగా ఉందని ఇప్పటికే టాక్. అనుష్క శెట్టి స్క్రీన్ ప్రెజెన్స్ మరీ ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆమె బాడీ లాంగ్వేజ్, ఇంటెన్సిటీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. విక్రమ్ ప్రభు మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తుండగా, హీరోయిన్ గా అనుష్క చేసే సీన్స్ సినిమాకు మేజర్ హైలైట్ అవుతాయని తెలుస్తోంది. ఘాటీ పాన్ ఇండియా స్థాయిలో, మల్టిపుల్ లాంగ్వేజెస్ లో సెప్టెంబర్ 5న విడుదల అవుతోంది. యాక్షన్ తో పాటు భావోద్వేగాలు కలిపి రూపొందించిన ఈ సినిమా ప్రేక్షకులను బలంగా కట్టిపడేస్తుందనే నమ్మకం క్రిష్ టీమ్ లో ఉంది. ఇప్పుడు రిలీజ్ చేసిన దస్సోర దస్సోర పాటతో ఆ అంచనాలు మరింత రెట్టింపు అయ్యాయి. ఇక సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అంచనాలను అందుకుంటుందో చూడాలి.

## కింగ్ సెంచరీ కొట్టేది యాక్షన్ డ్రామాతోనా!



కింగ్ నాగార్జున 100వ చిత్రం తమిళ దర్శకుడు రా.కార్తీక్ తో లాక్ అయిన సంగతి తెలిసిందే. కార్తీక్ తెరెక్కిం చింది ఒక్క సినిమాతో అయినా? కంటెంట్ పై నమ్మకంతో అవకాశం కల్పించారు. దీంతో కింగ్ లాక్ చేసిన స్టోరీ ఏమై ఉంటుంది? అన్న దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఎన్నో యాక్షన్ చిత్రాలతో పాటు, ఫ్యామిలీ ఎంటర్ టైనర్లతోనూ కింగ్ ప్రేక్షకుల్ని అలరించారు. వైవిధ్యమైన కథల్లోనూ నాగార్జున మెప్పిం చారు. దీంతో వందవ సినిమా స్టోరీ లైన్ నాగ్ రివీల్ చేసారు.ఇది పూర్తిగా యాక్షన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఉంటుందని ప్రకటించారు. కథపై ఆరేడు నెలలుగా వర్క్ జరుగుతుందన్నారు. ఏడాది క్రితమే కార్తీక్ కథ చెప్పాడని ఇప్పుడా కథ పూర్తి స్థాయిలో సిద్దమైందన్నారు. సినిమా గ్రాండ్ గా ఉంటుందన్నారు. ఇప్పటికే నాగ్ కెరీర్ లో ఎన్నో యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్లలలో నటించారు. కెరీర్ ఆరంభం నుంచి నాగార్జునను నటుడిగా నిలబెట్టిన చిత్రాలవే. ఫ్యామిలీ ఆడియన్స్ లో చిరస్థాయిగా నిలిచిపోయారంటే? కారణం ఎలాంటి కథ ఎంచుకున్నా? అందులో కుటుంబ నేపథ్యం ఉండేలా చూసుకున్నారు.ప్రయోగాలు వికటించిన సందర్బంలో ఫ్యామిలీ ఎంటర్ టైనర్లతో అలెర్ట్ అవ్వడం నాగార్జునలో మరో స్పెషాల్టీ. ఈ నేపథ్యంలోనే వందవ సినిమాలోనూ తనకు కలిసొచ్చిన అంశాన్నే కథా వస్తువుగా ఎంచుకు న్నారు. ఫ్యామిలీ కథకు యాక్షన్ అంశాన్ని జోడించి అందులో వైవిధ్యను చూపించే ఆస్కారం ఉంది. రా కార్తిక్ తొలి చిత్రం ఓసీడీ కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కింది. కథలో వైవిధ్యత ఉన్నా ప్రేక్షకులకు ఆ చిత్రం అంతగా కనెక్ట్ అవ్వలేదు. ఈ నేపథ్యంలో నాగ్ కోసం సిద్దం చేసిన యాక్షన్ ఫ్యామిలీ స్టోరీ ప్లాట్ లో కొత్త దనానికి ఎంత వరకూ ఛాన్స్ తీసుకుంటున్నారో చూడాలి.ఈ చిత్రానికి %-%100 నాటౌట్%-% అనే టైటిల్ పరిశీలనలో ఉంది. యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్లతో ఫెయి ల్యూర్ కంటే సక్సెస్ లే ఎక్కువగా ఉండటంతో ఈ టైటిల్ పరిశీలనలో ఉందన్నది మార్కెట్ లో గట్టిగా వినిపిస్తోన్న మాట. ఇదే నిజమైతే కథను నాగ్ ఎంతగా విశ్వశిస్తున్నారు? అన్నది అద్దం పట్టినట్లే. హీరోగా నాగార్జున సోలో చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చి ఏడాదిన్నర అయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కింగ్ హీరో ఎంట్రీ కోసం అక్కినేని అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే 100వ చిత్రం పట్టాలెక్కనుంది.

## బికినీలో చెలరేగిన షాలిని పాండే



తాజాగా ఈ సిరీస్ లో నియాన్ గ్రీన్ (చిలుకాకు పచ్చ) బికినీలో ప్రత్యక్షమైంది. సిసిలియన్ బీచ్ లలో షాలిని ఇలా బికినీలో సేద తీరుతోంది. సరైన హిట్లు పడలేదు కానీ, అర్జున్ రెడ్డి భామ షాలినీ పాండే రేంజ్ ఈ పాటికి వేరే లెవల్లో ఉండేది. బాలీవుడ్ లో వరుసగా అవకాశాలొస్తున్నా అవేవీ విజయాలుగా మారడం లేదు. ఇంతకుముందు హిందీ అరంగేట్ర చిత్రం జయేష్‌భాయ్ జోర్దార్ (2022) బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫెయిల్యూర్. అగ్ర హీరో సరసన ఈ ఒక్కటీ హిట్టు పడినా తన స్థాయిని పెంచుకునేందుకు అవకాశం ఉండేది. మహారాజ్ చిత్రంలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ సరసన పాండే కనిపించింది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద అంతంత మాత్రమే. దీంతో షాలిని ఎంత బాగా నటించినా గుర్తింపు అయితే లేదు. ఇడ్లీ కడై అనే తమిళ సినిమా, రాహు కేతు అనే హిందీ సినిమా చేస్తోంది షాలిని. ఇవి రెండు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. వీటిపై షాలిని చాలా హోప్స్ పెట్టుకుంది. ఈలోగానే సోషల్ మీడియాల్లో ఈ భామ తన అభిమానులకు నిరంతరం టచ్ లో ఉంటోంది. షాలిని ఇటీవల హద్దులు చెరిపేసి బికినీల్లో చెలరేగిపోతోంది. తాజాగా ఈ సిరీస్ లో నియాన్ గ్రీన్ (చిలుకాకు పచ్చ) బికినీలో ప్రత్యక్షమైంది. సిసిలియన్ బీచ్ లలో షాలిని ఇలా బికినీలో సేద తీరుతోంది.అంటూ పచ్చ రంగు లవ్ ఈమోజీని షాలిని షేర్ చేసింది. దీంతో ఈ బ్యూటీ బీచ్ పార్టీలో మునిగి తేల్తోందని అర్థమవుతోంది. షాలినితో పాటు తన స్నేహితురాలైన మేకప్ ఉమెన్ కూడా ఉన్నారు. బీచ్ పార్టీ ముగియగానే తిరిగి షూటింగుల్లో జాయిన్ అవ్వాల్సి ఉంటుంది. షాలిని తాజా ఫోటోషూట్ వైరల్ గా దూసుకెళుతుంటే, పచ్చ బికినీ లో షాలిని ఎంతో స్పెషల్ గా ఉందంటూ అభిమానులు కాంప్లిమెంట్లు ఇస్తున్నారు.